డా. బి. ఆర్. అంబేద్కర్ 'కుల నిర్మూలన' కు 90 సంవత్సరాలు...

అభ్యుదయ రచయితల సంఘానికి 90 సంవత్సరాలు...

కుల నిర్మూలన తత్వవేత్త కెమెరా విజయ కుమార్ 10 వ వర్ధంతి స్మృతిలో...

మార్పుకు మార్గం

సొందాళ గ్రామం

ప్రచురణ

ప్రశ్న అధ్యయన వేదిక

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ

డా. బి. ఆర్. అంబేద్కర్ 'కుల నిర్మూలన' కు 90 సంవత్సరాలు...
అభ్యుదయ రచయితల సంఘానికి 90 సంవత్సరాలు...

కుల నిర్మూలన తత్వవేత్త కెమెరా విజయ కుమార్
10 వ వర్ధంతి స్మృతిలో...

మార్పుకు మార్గం - సొందాళ గ్రామం

(మానవతే మా మతమని ప్రకటించిన విశిష్ట గ్రామం)

ప్రచురణ :
కుల నిర్మూలన సమాఖ్య @
ప్రశ్న అధ్యయన వేదిక సంయుక్తంగా.

మే 2026

© కాపీ లెఫ్ట్, సర్వహక్కులు సమాజానివి

మూల్యం : అమూల్యం

వివరాలకు :
గౌరవ్
ప్రత్యామ్నాయ సాంస్కృతిక సమాఖ్య
9032094492

The caste is a state of mind. It is a disease of the mind. The teachings of the Hindu religion are the root cause of this disease. We practice the caste-ism, we observe the Untouchability, because we are asked to do so by the Hindu religion in which we live. A bitter thing can be made sweet. The taste of salty and astringent things can be changed. But the poison cannot be made nectar . To talk of annihilating castes while living in the Hinduism is like talking of changing the poison into nectar.““In short, so long as we remain in the religion which teaches a man to treat other man as filthy, the sense of discrimination on account of caste, which is deeply rooted in our minds, cannot be abolished. For annihilating the castes and the Untouchability from among the Untouchables, change of religion is the only panacea.

- Dr. B. R. Ambedkar

from 'Why Conversion ?

or What Way Emancipation ??

అంకితం

ప్రశ్న అధ్యయన వేదిక వ్యవస్థాపకులు,అద్వితీయ కులనిర్మూలన తత్వవేత్త, క్యాస్ట్ లెస్ హేతువాద సంఘం స్థాపకులు, బౌద్ధ పరిశోధకుడు, ప్రగతిశీల పాత్రికేయుడు, నెగిటివ్ కథల రచయిత, సమాజంలోని అట్టడుగు బతుకుల్లోని చీకట్లను చిత్రాలుగా మలిచిన మానవీయ ఫోటోగ్రాఫర్ , మహోన్నత “కెమెరా విజయకుమార్”కి...

అమరులైన భావోద్యమ మిత్రులకు

ఆత్మీయ నివాళులు

డా.మలయశ్రీ మహారచయిత. 150 పై చిలుకు గ్రంథాలు రాసారు. బహుభాషా పండితులు. సత్యార్థి, భౌతికవాది పత్రికలు స్థాపించారు. కరీంనగర్ కేంద్రంగా నవ్య సాహిత్య పరిషత్ ఏర్పాటు చేసి ఎందరికో అవార్డులు ఇవ్వడమే కాక సాహిత్య సేవ చేశారు. రెండు వేల ఏళ్ళ నాటి అశ్వఘోషుని "వజ్రాసూచి" తెలుగు చేశారు. బాల సాహిత్యం, చరిత్ర, మానవగీత, నాస్తిక సూక్తం వంటి ఎన్నో అంశాలు సృజించారు.

చేగిరెడ్డి చంద్రశేఖరరెడ్డి హేతువాది, మానవవాది. ప్రకాశం జిల్లా కేంద్రంగా భావోద్యమ రంగంలో అసాధారణ కృషి చేశారు. భగవద్గీత ను విమర్శిస్తూ రచన చేశారు. రాడికల్ హ్యూమనిస్టుగా సంస్థ కార్యదర్శిగా ఉండటమే కాకుండా హేమా పబ్లికేషన్స్ లోగోను ఆయనే అందంగా డిజైన్ చేశారు. ఇంకా చిత్రలేఖనం, నాటక రంగంలో కూడా ఆయనకి అభినివేశం ఉంది. అనేక హేతువాద రచనలు చేసిన భావోద్యమశీలి.

డా. సానికొమ్ము సురేష్ న్యూ సోషలిస్ట్ ప్రాక్సిస్ నాయకుడు.డిస్కార్డ్ వేదిక భాద్యుల్లో ఒకరు.సామాజిక చైతన్యం కలిగిన వైద్యుడు. మార్పు కోసం మార్క్సిస్టు స్పృహతో కృష్ణాజిల్లా ఇంకా గుంటూరు కేంద్రంగా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టిన నిబద్ధత కలిగిన కామ్రేడ్. అనేక ప్రజా సంఘాలతో సత్సంబంధాలు గలమానవీయ వ్యక్తిత్వం. నదిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించారు. సామ్యవాద సంస్కృతికి ఆయన స్ఫూర్తిదాత.

My Sincere Thanks

Vaishali Goswami
Applied Theatre India Foundation,
Ahmadnagar

Deshpande Guruprasad
Journalist, Newasa

Comrade Baba Argade
Communist Party of India

Sharad Baburao Argade
President, Soundala Village

Bhivsen Sarangdhar Garad
Vice-President, Soundala Village

Bharath argade
Farmer, Soundala Village

Pratibha Pisode
Gram (Sewika) Panchayat Officer

Bharat Jadav & Kiran
Kaikadi Maharaj Matt, Pandarpur

Raghunath Dhokne
Rauri Village

Along with many friends &
well-wishers who helped me alot....

ప్రస్తావన

ప్రపంచంలో మొట్టమొదటి ఫోటో 1826లో సరిగ్గా 200 ఏళ్ళ క్రితం తీసింది. దాని పేరు "కిటికీ లో నుంచి కనబడే దృశ్యం." (View from the window). బహుశా జీవితంలోని సౌందర్యం మాత్రమే కనబడే ఔత్సాహికులకు ఈ దేశంలో వేల శతాబ్దాలుగా అమలవుతున్న కులం కనబడకపోవచ్చు.

కళ్ళు లేకపోవడం కనబడకపోవడం అంధత్వం కావొచ్చు. కానీ, కళ్ళుండీ చూడకపోవడం, చూడాలని అనుకోకవడమే ఈ దేశపు కులతత్వం. అది అర్థం కావాలంటే అన్ని సిద్ధాంత కళ్ళద్దాలనీ విడనాడాలి. సమాజపు అట్టడుగు పొరల్లోని సాంస్కృతిక మూలాల్ని అధ్యయనం చేయాలి.

ఎప్పటికప్పుడు బలపడుతున్న ఆ కుల వివక్షతను బయటకు తీసి చూపించే యోధులు కొందరుంటారు. అందులో కెమెరా విజయ కుమార్ ఒకరు. ఈ దేశంలోని కులతత్వాన్ని నిర్మూలించడానికి మరణించే వరకు మనస్ఫూర్తిగా కృషి చేసిన మహావ్యక్తి. తెలుగు నేల ఆయన్ను కోల్పోయి దశాబ్దం.

ఆయన కోసం ఆయన రచనలు, వ్యాసాల వరకైనా బయటకు తీసుకువద్దామని చేసిన ప్రయత్నం కొనసాగలేదు. కారణాలు తెలీదు కానీ ప్రస్తుత వ్యవస్థ పరయీకరణకు ఒక పరాకాష్ట. దీనిని అధిగమించడం మనిషి అవసరం. నిలువరించలేపోతే అది మొత్తం మనిషితనానికి ప్రమాదం.

అలాంటి మనిషితనం కోసం అమానుషత్వానికి వ్యతిరేకంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 1936 లో 90 ఏళ్ళ క్రితం ప్రతిపాదించిన మార్గంలో స్వాతంత్ర్యం వొచ్చిన సుమారు 80 ఏళ్లకు, రాజ్యాంగం అమలు పరచిన 77 ఏళ్లకు ఒక గ్రామం సమిష్టిగా సమున్నత స్థాయిలో తీసుకున్న నిర్ణయమే ఈ రచనకు నాంది.

అదే ఏ క్రియాశీల మార్పుకైనా పునాది.

ముందుమాట

షిరిడీ వెళ్ళి చాలా ఏళ్ళు అయ్యింది. ఇలా వెళ్లాల్సి వస్తుందని అనుకోలేదు. 'సబ్ కా మాలిక్ ఏక్' అంటూ ఆధ్యాత్మిక సమానతను ఆచరణాత్మకంగా ప్రబోధించిన సాయిబాబా అంటే హిందూత్వ వాదులకు ఇప్పటికీ కడుపు మంటే. అలాంటి షిరిడీ కి నాలుగైదు గంటల ప్రయాణం దేశంలోనే మొట్టమొదటి కులరహిత **(First Caste Free Village In India)** స్వయం ప్రకటిత గ్రామం సొందాళ. పేరులోనే కాదు ఊరిలో కూడా సౌందర్యమే.

అహల్యానగర్ జిల్లా, నెవాస తాలూకాలో ఉన్న చిన్న గ్రామం. ఒక్కొక్క కాంటాక్ట్ ను పట్టుకుని ఆ ఊర్లో వాలిపోయిన నాకు ఎదురైన అనుభవాల రూపమే ఈ చిన్న పొత్తం. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ కలగన్న కులనిర్మూలన రచనకి తొంభై సంవత్సరాలు అయిన సందర్భంగా మిత్రులు కెమెరా విజయకుమార్ స్మృతిలో ఇదిలా ప్రచురించడం జరుగుతోంది. గత కొంత కాలంగా 'కుల నిర్మూలన సమాఖ్య ' ఆధ్వర్యం లో పరిమిత ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాం.

1. కులానికి సవాలు 2. భారతదేశ పతనానికి ప్రధాన కారణం : కులం ఇంకా కులనిర్మూలనకి 85 ఏళ్లు నిండిన సందర్భంగా 3.కుల నిర్మూలన కోసం...(వ్యాస సంకలనం) అలానే మొట్ట మొదటి కులాంతర ప్రయత్నాలను హర్షిస్తూ 4. ఆంధ్రరాష్ట్ర సాంఘిక సంస్కర్తలు – శతవార్షి కోత్సవ సందర్భం (పి.హెచ్.గుప్తా గారి వ్యాసం) 5.కాకినాడలో ఒక సాంఘిక సంస్కరణ – శతవార్షిక సమాలోచన (యలమంచిలి వెంకట ప్పయ్య గారి వ్యాసం) గతంలో ప్రచురించడం జరిగింది.

కుల నిర్మూలన సమాఖ్య తరపున నిర్వహించిన సమావేశం గురించిన సమీక్షను ఆయా వ్యక్తుల అభిప్రాయాలతో 6. కుల నిర్మూలనకై గళమెత్తిన సదస్సు 'పేరిట ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ స్ఫూర్తి హఠాత్తుగా ఊడిపడింది కాదని చెప్పడమే నా ఉద్దేశ్యం. సమాఖ్య భావనతో అడపాదడపా చేస్తున్న కార్యక్రమాలు అన్నింటా అంతర్లీనంగా ఉన్నది బాబాసాహెబ్ అందించిన స్ఫూర్తి మాత్రమే. అందులో భాగమే ఈ కృతి.

మార్పుకు మార్గం – సొందాల గ్రామం

నేనో అద్భుతం చూసాను. అద్భుతంతో గడిపాను. అందరం కలిసి చేయగల అద్భుతం. అన్ని ప్రాంతాల్లో అమలు పరచి తీరాల్సిన అద్భుతం. ఐకమత్యంగా ఉంటే ఎంతటి గొప్ప నినాదమైనా సరే నిజమవుతుందనే ఆచరణాత్మక ప్రేరణకి అద్భుతమైన కొలమానం మహారాష్ట్రలోని "సొందాల" గ్రామం.

ఫిబ్రవరి 5, 2026 వ తేదీన కులరహిత గ్రామంగా గ్రామసభ

సొందాల గ్రామ పంచాయతీ కార్యాలయం

తీర్మానాన్ని ప్రకటించిన నాటి నుంచి అనుకుంటూనే ఉన్నాను అక్కడికి వెళ్లాలని. మొత్తానికి ఏప్రిల్ మొదటి వారంలో వాలిపోయాను. మిట్టమధ్యాహ్నం మండు టెండలో గ్రామ పంచాయతీ కార్యాలయం చూసి విస్తుపోయాను.

తమిళనాట ఆరోవిలి గురించి తెలుసు. అలానే, ఆగ్రా దయల్‌బాగ్ దగ్గర ఇంకా దేశంలో కొన్ని ఆధ్యాత్మిక ఆశ్రమాల్లో ఏవో ప్రయోగాలు చేయడం విన్నాను. కొన్ని స్వయంగా చూసాను. కానీ, ఏకంగా "మేము కుల మతాలను రద్దు చేసుకున్నాం" అంటూ అంత బోర్డు వేలాడదీసి ప్రకటించిన

ధూమపానాన్ని, మద్యపానాన్ని, కులాన్ని,
దూషణల్ని నిషేధిస్తూ ప్రచార బోర్డులు

గ్రామం ఇదేనేమో. కుల మతాలను రద్దు చేసుకున్న విద్యార్థుల సంఖ్య కేరళ లో పెరుగుతోంది. మరో వైపు పుట్టిన నాటి నుండి పోయే వరకూ కుల తత్వాన్ని,అమానుష ఆచారాల కొనసాగింపును మోస్తున్న మూక మనస్తత్వాల దౌర్జన్యాలు కూడా పేట్రేగిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఆ గ్రామం వెళ్ళడం అవసరం అనిపించిది.

అందంగా, శుభ్రంగా, ఆత్మీయంగా ఆహ్వానిస్తూ మరాఠా యోధుల చిత్రాల మధ్య హుందాగా నిల్చి ఉంది. ఆ రోజు సాయంత్రం దగ్గరలోని

కామ్రేడ్ బాబా ఆర్గడే తో, కామ్రేడ్ నివాస్ లో, గ్రామంలో ఏర్పాటు చేయనున్న నూతన లైబ్రరీ కోసం సర్పంచ్ బాబురావు ఆర్గాడే కి Lohia On Caste పుస్తకం బహుకరణ

షుగర్ ఫ్యాక్టరీ గెస్ట్ హౌస్ లో విశ్రాంతి తీసుకుని ఉదయాన్నే మళ్ళీ వెళ్ళాను. అప్పటికి మీడియాలో చూపినట్లు ఏదో సంస్కరణవాద ప్రభావం మాత్రమే అన్న భ్రమ పోయింది.

సుమారు 5000 ఏళ్లనాటి అమానుషం. ఇంకా నాగరిక సమాజంలో ప్రభావశీలంగా నెలకొన్న అధర్మం. అసమానత్వం, వివక్షత కలగలిసిన కాలకూట విషం, కులతత్వం. అలాంటి అక్రమ వ్యవస్థీకృత అన్యాయానికి వ్యతిరేకంగా ఒక్కరు కాదు, ఏకంగా గ్రామమే ఎదురొడ్డి నిల్చిందంటే అందుకు ఎంతటి ధైర్యం కావాలి.

గ్రామంలో స్కూల్, పిల్లలతో పాటు నైబర్స్ సినిమా చూస్తున్న సర్పంచ్

ధర్మం అదేదైనా సరే, మనుషుల్ని కలపాలే కానీ విడదీయరాదు. సనాతన ధర్మం పేరుతో ఎన్నో ఏళ్ళ నుండి సాటి మనుషుల పట్ల క్రౌర్యం చూపుతున్న మతం ఎప్పటికైనా మారడం అవసరం. ఆధిపత్య భావజాలం అదేదైనా కాలక్రమంలో మానవాళి ముందు ముద్దాయిగా మిగిలిపోక తప్పదు.

అదిగో, ఆ విషయం తెలుసుకునీ, కళ్ళు తెరిచి ప్రపంచాన్ని చూస్తున్న ఒక గ్రామం వేసిన గొప్ప ముందడుగుకి మూలమే ఈ కులరహిత తీర్మానం. ఇదేదో ఒక్కరోజులో అనుకుని చేసింది కాదు. ఒకరిద్దరితో పూర్తయ్యింది

సొందాల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లు, సిద్ధేశ్వర దేవస్థానం, ఛత్రపతి శివాజీ విగ్రహం

కాదు. దీని వెనుక దృఢమైన సంకల్పం ఉంది. సమష్టి కృషితో నిర్మించుకున్న దీక్ష ఉంది.

ఆ సంకల్పం, దీక్ష పేరే కామ్రేడ్ బాబా ఆర్గడే. ప్రస్తుత సర్పంచ్ శరద్ బాబురావు ఆర్గడే తండ్రి. 50 ఏళ్ళ నుండి భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) లో కొనసాగుతున్నారు. ఊరికి కాస్త దూరంగా పొలాల మధ్య సుత్తి కొడవలి గుర్తుతో ఆపేక్షగా కట్టుకున్న ఆ ఇంటి పేరు, "కామ్రేడ్ నివాస్". అది చూసి ఆశ్చర్యపోయాను.

నరేంద్ర ధభోల్కర్, గోవింద పన్సారే, బాబా అడ్డవే వంటి ఎందరో మహామహులతో కలిసి ఆయన పనిచేశారు. ఆ భావజాల ప్రభావమే కుటుంబం మీద కూడా ఉంది. అదే ప్రమోద్ జింగాడే అనే సామాజిక కార్యకర్త తో అనేక దఫాల చర్చలు జరిపిన పిమ్మట ' కులరహిత ' గ్రామం అనే భావనకు ఆద్యం అయ్యింది.



श्री. शरद बाबुराव आरगडे यांनी केलेली विविध समाज उपयोगी कामे

1. गावात पूर्णपणे सिमेंटाळ बंदी. तिची किंमत ५०० /- दंड
2. कन्यादान योजना – गावातील मुलीच्या लग्नात ५००० /- कन्यादान
3. विधवा सन्मान योजना
4. पिठाची गिरणी – १ रु किलो प्रमाणे दळण
5. गावातील निराधार वृद्धांना ग्रा पं मार्फत रोज दोन वेळा मोफत भोजन
6. ५ रु मध्ये २० ली. पंढ व शुद्ध फिल्टर पाणी
7. २७९ फारुळ मंजूर तालुक्यात अव्वल नंबर
8. ५० % दाने मतदान
9. संपूर्ण गाव CCTV निगेंरित
10. विधवांना भाऊबीज १००० रु
11. विधवांना खाबंधन १००० रु
12. प्रत्येक विवाहीतला मागली दिड किलो मोफत साखर
13. दिव्यांगा साठी वार्षिक रक्कम
14. गावातील आठवडे बाजारात घाबी घाला विक्रेत्यांना मोफत छत्री वाटप
15. गावातील बाल कामगार बंदी
16. ओनलाईन रम्मी, जुगार बंदी
17. अंधश्रद्धा निर्मुलन रूढी परंपरेला फाटा
18. एकल महिला पुनर्विवाह साठी आर्थिक मदत
19. संध्याकाळी ५ ते ९ विद्यार्थ्यांसाठी मोबाईल बंदी
20. मानुसकीची भिंत
21. जिल्हा परिषद शालेसाठी ४ INTRACTIVE बोर्ड
22. पाझर तलाव खोलीकरण
23. जलयुक्त गाव
24. जलजिवन मिशन अंतर्गत पाणीपुरवठा
25. सार्वजनिक शौचालय
26. गावातील वस्तीमध्ये,समाज मंदिरासमोर पेव्हर ब्लॉक
27. शाळा व ग्रामपंचायात साठी सोलर सुविधा
28. स्मशान भूमी सुशोभीकरण
29. गावात विविध प्रकारचे वृक्ष लागवड
30. हुंडा देणार घेणार कळवा आणि 5000 रु बक्षीस मिळवा.
31. उच्च शिक्षण घेणाऱ्या गरजू मागासवर्गीय विद्यार्थ्यांना 11000 /- आर्थिक मदत
32. इयत्ता १ ते ५ पर्यंत शिक्षण घेणाऱ्या मुलींचा सर्व खर्च ग्रामपंचायत करणार
33. शेतकरी सन्मान सोहळा
34. संध्याकाळी 6 ते 8 अभ्यास साठी भोंगा वाजवला जातो
35. गावातील मुलींना पोस्ट मध्ये सुकन्या योजना खाते उघडले
36. गावामध्ये रोज सकाळी 10.00 वाजता राष्ट्रगीत वाजवले जाते.
37. जातमुक्त गाव (Cast Free Village)

ग्रामपंचायत कार्यालय सोंदाळा

ता.नेवासा जि.अहिल्यानगर महाराष्ट्र

Email ID : gp.sondalatal@gmail.com

सरपंच
श्री. शरद बाबुराव आरगडे

ग्रामसेवक
श्री. विजयराज सुरेशराव गडद

दिनांक : ६५/२/२०२६

ग्रामसभा ठराव ग्रामपंचायत सोंदाळा तालुका नेवासा जिल्हा अहिल्यानगर

दिनांक : 05 फेब्रुवारी 2026

ठराव नं 02 श्री. असलम तक्कट

विषय नं 02 :- ग्रामसभेत भारतीय संविधानातील समता, बंधुता व सामाजिक न्याय या मूल्यांनुसार गावातील जातीय भेदभाव, असमृपता व अन्याय दूर करून एकसंघ, मानवतावादी समाज निर्माण करण्यासाबत सविस्तर चर्चा करणे बाबत.

ठराव नं 02 :- आज दिनांक 05/02/2026 रोजी वार गुरुवार दुपारी 4.00 वाजता ग्रामपंचायत सोंदाळा येथे सरपंच यांच्या अध्यक्षतेखाली ग्रामसभा आयोजित करण्यात आली. सदर ग्रामसभेत भारतीय संविधानातील समता, बंधुता व सामाजिक न्याय या मूल्यांनुसार गावातील जातीय भेदभाव, असमृपता व अन्याय दूर करून एकसंघ, मानवतावादी समाज निर्माण करण्याबाबत सविस्तर चर्चा करण्यात आली.

मौजे सोंदळा गावामध्ये जाती, धर्म, पंथ, वंश यांच्या आधारावर कोणताही भेदभाव केला जाणार नाही. गावातील सर्व नागरिक समान असून "माझी जात – मानव" ही भावना स्वीकारण्यात येत आहे. सार्वजनिक ठिकाणे, शासकीय सेवा, पाणी स्रोत, मंदिर, स्मशानभूमी, शाळा, सामाजिक कार्यक्रम इत्यादी सर्वांसाठी समान व खुले राहतील. गावात कोणतीही असमृपता, सामाजिक बहिष्कार किंवा जातीय अन्याय आणि गावातील कुणीही जातीय तेढ निर्माण होईल अशी सोशल मीडियावर पोस्ट करणार नाहीत तसे आढळल्यास ग्रामपंचायत व ग्रामसभा आवश्यक ती कारवाई करेल. यापुढे सोंदळा गाव "जातमुक्त गाव (Caste Free Village)" म्हणून घोषित करण्यात येत आहे.

सदर ठरावास भारतीय संविधानाचे शिल्पकार भारतरत्न डॉ. बाबासाहेब आंबेडकर, क्रांतिसूर्य महात्मा ज्योतिराव फुले, क्रांतिज्योती सावित्रीबाई फुले, राजर्षी शाहू महाराज, महात्मा गांधी यांच्या समता व मानवतावादी विचारांची प्रेरणा लाभलेली आहे. उपरोक्त या उपक्रमाची संकल्पना व मार्गदर्शन सामाजिक कार्यकर्ते श्री. प्रमोद झिंजाडे यांच्या कार्यालूर प्राप्त झाले असून ग्रामसभा त्यांचे विशेष आभार व्यक्त करते. हा ठराव सर्वानुमते/एकमताने मंजूर करण्यात आला असून शासनाकडे पुढील नोंद व कार्यवाहीसाठी पाठविण्यात यावा.

असे आजच्या सभेत सर्वानुमते ठरले व ठराव एकमताने मंजूर करण्यात आला.

सूचक :- श्री. शरद बाबुराव आरगडे

अनुमोदक :- श्री. बाबासाहेब मल्हिंद बोधक

ठराव सर्वानुमते मंजूर असे.

ग्रामपंचायत अधिकारी
ग्रामपंचायत कार्यालय सोंदाळा
ता.नेवासा, जि.अहिल्यानगर

सरपंच
ग्रामपंचायत कार्यालय सोंदाळा
ता.नेवासा, जि.अहिल्यानगर

విశేష గ్రామ సభలో చేసిన కులరహిత తీర్మానం, అమలు చేస్తున్న 37 విశిష్ట కార్యక్రమాల జాబితా.

ప్రస్తుత సర్పంచ్ తాత భానుదాస్ మారుతి ఆర్గడే మరణానంతరం ఆయన దేహాన్ని 90 వ దశకంలోనే దగ్గరలోని ప్రవా మెడికల్ కాలేజీ హాస్పిటల్ కి దానం చేసిన చరిత్ర ఆ ప్రగతిశీల కుటుంబానిది. అంతే కాదు ప్రస్తుత సర్పంచ్ భార్యా సమేతంగా మరణానంతరం దేహదానం చేశారు. ఆ ప్రాంతంలో అదో చరిత్ర.



కామ్రేడ్ బాబా ఆర్గడే జీవితం, కృషి కోసం సునీల్ గోసావీ సంపాదకత్వంలో, నరేంద్ర ధబోల్కర్ ,గోవింద పన్సారే తదితరులకు అంకితం ఇస్తూప్రచురించిన ' క్రాంతి దీప్' గౌరవ గ్రంథం ముఖ చిత్రం,గ్రామంలో మొట్ట మొదటి దక్షిణాదికి చెందిన పరిశీలకునిగా తెలుగులో నా అభిప్రాయం...

15 ఏళ్ళుగా నిరవధిక స్వతంత్ర సర్పంచ్‌గా కొనసాగుతున్న బాబురావు ఇప్పటివరకు 37 ఆదర్శ తీర్మానాలు చేశారు. దేశంలోని ప్రతి గ్రామము తెలుసుకోవాల్సిన ఆచరణాత్మక ప్రేరణదాయక తీర్మానాలివి. ఫిబ్రవరి 5 న గ్రామసభ ఆమోదించిన ఆ కార్యక్రమాల చిట్టా నా వరకూ నాకో అబ్బురం.

గ్రామంలో అసభ్య భాష, దూషణ, తిట్లు నేరం. 500 జరిమానా. అందుకోసం ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అమ్మాయి పెళ్లికి ఐదు వేలు. కులాంతర, వితంతు పునఃవివాహాలకు పదకొండు వేలు. బాలకార్మిక వ్యవస్త నిషేధం. వరకట్నం నిషేధం. ఆన్లైన్ రమ్మీ, జూదం నిషేధం. మూఢనమ్మకాల నిర్మూలన.

గ్రామంలోని ప్రాథమిక స్కూల్ ఓ అద్భుతం. ప్రతీ తరగతికీ డిజిటల్ ఇంటరాక్టివ్ బోర్డులు. ఉదయం వెళ్ళి పిల్లలకి 'నైబర్స్' సినిమా చూపించి, ప్రధానోపాధ్యాయులు అశోక్ పండిత్ తో చర్చించి కొన్ని సూచనలు చేసాను. ఊరి గోడలన్నీ పిల్లలకి ఉపయోగమైన పదాలతో ఉన్న అక్కడ పిల్లల ఫిలిం సొసైటీ అవసరం.

ప్రతి రోజూ ఉదయం ఊరంతా వినబడేలా జనగణమన మోగుతుంది. అంతా నిలబడాలి. సాయంత్రం 6 గంటలకు సైరన్ మోగుతుంది. ఊర్లోని పిల్లలు అంతా మొబైల్ ఫోన్లు వొదిలి మళ్ళీ 8 గంటలకు సైరన్ మోగే వరకూ కచ్చితంగా పుస్తకం పట్టుకుని చదవాలి. ఊరంతా వివిధ రకాల వృక్షాలు, మొక్కల పెంపకం.

సామూహిక ప్రార్థనా మందిరాల ముందు చిన్న పేవర్స్ బ్లాక్, ఇంకా సోలార్ పవర్ ఏర్పాటు. ప్రతి ఇంటికి టాయిలెట్. వాన నీటి గుంతలు. వాటర్ మేనేజ్మెంట్. శ్మశాన సుందరీకరణ. ఇవి కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజానీకం వద్దకు తీసుకువెళ్ళే క్రియాశీలకు నిర్మాణం.

ఇదంతా ఒకెత్తయితే 1 నుండి 12 వ ఏట వరకూ అమ్మాయి చదువు పూర్తి ఖర్చు గ్రామ పంచాయతీయే భరిస్తుంది. సుకన్య పథకం ప్రారంభ

ప్రీమియం పంచాయతీఏ కడుతుంది. షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు 11 వేలు ఇస్తుంది. గోధుమలు కేజీ ఒక్క రూపాయికె పిండి ఆడి ఇస్తారు.

అంతేనా, 5 రూపాయలకే 20 లీటర్ల మంచి నీరిస్తుంది. ఊర్లోని సెలూన్లు అన్నీ కూడా 50% డిస్కౌంట్ తో సగం ధరకే క్షవరం చేస్తాయి. ప్రతి దీపావళి పండుగ సందర్భంగా ప్రతి కుటుంబానికి చక్కెర పంపిణీ చేస్తారు. దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలతో పాటు ఏడాదికి వెయ్యి రూపాయలు. వృద్ధులకు భరోసా.

ఇదంతా ఒకెత్తయితే వ్యవసాయం చేసే 60 ఏళ్లు నిండిన ప్రతీ రైతుకి పంచాయతీ ఊరందరి సమక్షంలో చేసే రిటైర్మెంట్ సంబరం ఒక్కటీ ఒకెత్తు. దేశంలో గ్రామీణ రైతు శ్రమ పట్ల గౌరవాన్ని పెంచే ఇలాంటి మానవీయ సత్సాంప్రదాయాన్ని అమలు చేస్తున్న బహుశా ఏకైక గ్రామం ఇదేనేమో.

ఊర్లో మానవతా గోడ ఉంది. అవసరం లేని వస్తువులు, బట్టలు అక్కడ పెడతారు. గ్రామ పంచాయతీ ఎదురుగా సిద్ధేశ్వర స్వామి దేవస్థానం పేరుతో పురాతన శివాలయం ఉంది. "మానవ ధర్మమే మా ధర్మం – మానవతే మా జాతి " అంటూ ఏర్పాటు చేసిన బోర్డు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉంటుంది.

ఇప్పుడు చెప్పండి. ఇదో అద్భుతం కాదా. అపూర్వం కాదా. అభిలషణీయం కాదా. ఆలోచనాత్మకం కాదా. ఆచరణాత్మకం కాదా. అభినందనీయం కాదా. అనుసరణీయం కాదా. అందుకే అప్పటికప్పుడు అద్భుతాన్ని అన్వేషిస్తూ వెళ్ళిపోయాను. మది లోతులో ఒదిగిన మహారాష్ట్ర దారుల్లో సాగిపోయాను.

సరిగ్గా 90 ఏళ్ళ క్రితం 1936 లో అభ్యుదయ రచయితల సంఘం ఆవిర్భావ ప్రకటనలో "ఆకలి, పేదరికం, సామాజిక వెనుకబాటుతనం, రాజకీయ ఆధిపత్యాలకు వ్యతిరేకంగా అశాస్త్రీయ భావాల్ని నిరసిస్తూ భారతీయ నూతన సాహిత్యం వెలువడాలని" ఉంది. అదే సమయంలో అంబేద్కర్ ప్రసంగించని / (ప్రసంగించనివ్వని) ఉపన్యాసం "కుల నిర్మూలన"

కూడా సమానత ప్రతిపాదించింది. ఆ స్ఫూర్తి మాత్రమే ఈ ప్రయాణానికి నాంది.

అప్పుడే అయిపోయిందనుకుంటున్నారా? లేదు. నిజానికి ఇప్పుడే మొదలైంది అసలు విషయం. మొదటి రోజు నేను పంచాయతీ ఆఫీసు లో ఉండగానే వచ్చిన ఒక యువజన హిందూత్వ సంస్థ వ్యక్తులు నిష్టూరంగా అక్కడి అధికారిణితో మాట్లాడారు. నాణానికి మరో వైపు ఉంటుంది కదా.

నేను వెళ్ళిన రోజు అక్కడికి దూరంగా ఏదో అన్నా హాజరే కార్యక్రమం ఉండడంతో సర్పంచ్ అక్కడికి వెళ్ళారు. కాసేపు గ్రామ పంచాయతీ లో ఉన్న నాకు, దగ్గరలోని " విఠల్రావు షిండే సహకారీ సక్కర్ ఖార్ఖానా" షుగర్ ఫ్యాక్టరీ గెస్ట్ హౌస్ లోని ఒక గదిలో వసతి ఇచ్చారు. మరునాడే సర్పంచ్ నా కోసం ఫ్యాక్టరీకి వొచ్చాడు.

ఒకప్పుడు సర్పంచ్, ఉప సర్పంచ్ ఇరువురూ ఆ ఫ్యాక్టరీ ఉద్యోగులేనట. ఆ ఫ్యాక్టరీలో మొలాసిస్ తయారు చేయరట. ఆ వివరాలు చెబుతూ ఉదయపుటెండలో ఆయనతో జరిపిన పిచ్చాపాటి సంభాషణ నాకు ఓ గొప్ప స్ఫూర్తి కలిగించింది. దానిని ఇక్కడ సంక్షిప్తంగా తెలుగులో ఇస్తున్నాను ;

సొందాల గ్రామ సర్పంచ్ తో నా ముఖాముఖి ఇంటర్వ్యూ :

ప్ర. ఇంతటి సాహసోపేత నిర్ణయం వెనుక ఉన్న దృఢమైన స్ఫూర్తి ఏంటి ?

జ. అది ప్రజలదే. కులరహిత గ్రామంగా పెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. కులమతాలకతీతంగా ఒక పురోగామి మార్గం కోసం ముందడుగు వేశారు.

ప్ర. ఇదెలా సాధ్యం అయ్యింది ?

జ. ఒక్కరోజులో ఐతే కాలేదు. ఇందుకోసం కొన్నాళ్లుగా సుస్థిర ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నాము. గాంధీ, ఫూలే, అంబేద్కర్, శివాజీ వంటి మహనీయుల జయంతి, వర్ధంతుల సమయంలో ఇంకా ఆగస్టు 15, జనవరి 26 తేదీల్లో అంతా దేశం పేరు చెప్పి ఊగిపోతారు. కానీ, ఆయా నాయకులు చెప్పిన ఐక్యతా, దేశ సమగ్రత కులమతాలకు అతీతంగా ప్రజలు జీవించినప్పుడే కదా సార్థకం అయ్యేది.

ప్ర. అందుకోసం మీరు చేపట్టిన పనులు ఏవి?

జ. ప్రేమ కంటే ముందు ద్వేషం అలముకుని ఉన్న పరిస్థితుల్లో మానవత వైపు మళ్ళడమే మాకు పరిష్కారంగా కనబడింది. కరోనా వైరస్ వ్యాప్తి చెందిన కాలంలో అంతా పరుగులు పెట్టాం. మరి అంతకంటే ప్రమాదకరమైన కులతత్వం వైరస్, మతతత్వ వైరస్ ఇప్పుడు మా చుట్టుపక్కల వ్యాపిస్తున్నాయి. అవి మా గ్రామంలోకి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగమే ద్వేషరహిత భావజాల కార్యాచరణ. మనుషులంతా ఒక్కటే అని నమ్మి ఆచరించే అవగాహనాయుత ప్రకటన.

ప్ర. పంచాయతీ సభ్యులు ముందుగా చర్చించాకే ఈ నిర్ణయం తీసుకున్నారా?

జ. అవును. పది మంది సభ్యులతో పాటు ముందుగానే గ్రామ ప్రజలతో కూడా చర్చించి మాత్రమే కులరహిత గ్రామంగా ప్రకటించాం.

అంతకుముందే, దూషణ మొదలు జూదం వరకూ అధికారికంగా నిషేధించాం. తర్వాత విశేష గ్రామ సభలో ఆశ్చర్యకరంగా అందరిచేత ఈ తీర్మానం ఆమోదించబడింది.

ప్ర. మరి ఇన్ని చేసిన మీరు గ్రామంలో పాన్, ఖైనీ, గుట్కా, తంబాకూ, పొగాకు, మద్యం మాదక ద్రవ్యాలు ఎందుకు నిషేధించలేదు ?

జ. అన్నీ ఒక్కసారే సాధ్యం కావు కదా. అలాగే విడతల వారీగా మీరు ప్రస్తావించినవన్నీ కూడా చేయడానికి ప్రయత్నం చేస్తాం.

ప్ర. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా కూడా తీర్మానం చేశారు కదా?

జ. అవును. అదే కాదండి, భర్త చనిపోయాక స్త్రీ ల పట్ల అమలయ్యే అమానుష ఆచారాలను వ్యతిరేకించాం. పండుగలకు, పబ్బాలకు శుభ కార్యాలకు వారి చేతులతో హారతులు ఇప్పించడమే కాదు, స్వాతంత్ర్య దినోత్సవం రోజున, గణతంత్ర దినోత్సవం వేడుకప్పుడు వారి చేతనే జండా వందనం జరిపిస్తాం.

ప్ర. కులరహిత గ్రామంగా ప్రకటించినప్పుడు మీకు ఎదురైన ప్రతికూల అభిప్రాయాలు, అనుభవాలు ఏవైనా ఉన్నాయా?

జ. ఏవో కొన్ని ఉన్నాయి కానీ ఇది చెడ్డదని మాత్రం ఇప్పటివరకూ ఎవరూ సూటిగా చెప్పలేదు. సొంత భావాలు ఏవైనప్పటికీ కూడా ఈ నిర్ణయం కోసం బహిరంగంగా సమర్థిస్తూనే మాట్లాడారు. కానీ మరాఠా ను కాబట్టే బహుశా మమ్మల్ని ఉపేక్షించారు కానీ ఇదే నిర్ణయం ఏ దళితులో లేదా పీడిత వర్గాల ప్రజలో తీసుకుని ఉంటే ఆ పరిణామాలు ఇలా ఉండేవి కాదేమో.

ప్ర. మరి, రాజకీయ నాయకులు, పార్టీల సంగతి ఏమిటి ?

జ. పైపైకి తియ్యగా మాట్లాడే ఎందరో రాజకీయ నేతలు లోలోపల మాత్రం అగ్గిమీద గుగ్గిలం అయిపోతారు. కనబడితే భుజం తడుతూ పొగడ్తలు కురిపిస్తారే కానీ, గ్రామానికి మాత్రం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయరు.

ప్ర. ఇంతటి ప్రచారం, ఫోటోలు గ్రామంలో పెట్టిన మీకు రాజ్యాంగ పీఠిక ఫోటో ఎక్కడా లేదని లోటనిపించలేదా?

జ. రాజ్యాంగ స్ఫూర్తితో రూపొందిన నిర్ణయాలే ఇవి. ఇప్పుడు మీరు సూచించారు కనుక కచ్చితంగా ఏర్పాటు చేస్తాం.

ప్ర. అలాగే, పిల్లలకు, మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు పరిచయం చేస్తే బావుంటుందేమో.

జ. కచ్చితంగా బాగుంటుంది. ఆ దిశగా ప్రయత్నిస్తాం. (గ్రామం కోసం పాడిన ఒక పాట మొబైల్ లో చూపిస్తూ) ఇలాంటి పాటలు, పద్యాల్ని పరిచయం చేయాలి. అలాగే త్వరలోనే శ్రీరాంపూర్‌కి చెందిన మయూర్ పరదేశి దర్శకత్వంలో 'సొందాల ప్యాటర్న్స్' అనే సినిమా కూడా తీసే ప్రయత్నం చేస్తున్నాం.

ప్ర. కులరహిత గ్రామం లాగానే మతరహిత, మొట్టమొదటి సెక్యులర్ గ్రామం అయ్యే అవకాశం ఉందా?

జ. తప్పకుండా. మనిషితనమే మా మతం. మానవత్వమే మా జాతి అని సమిష్టిగా సమున్నత స్థాయిలో రచనాత్మకంగా ప్రకటించిన గ్రామం మాది. 2500 జనాభా కలిగిన ఈ గ్రామం మార్పుకు మార్గదర్శి కావాలన్నదే మా ఆకాంక్ష.

ప్ర. కులరహితం అనేది ఆదర్శం సరే. కానీ, ఆచరణాత్మకంగా ఏవైనా సమస్యలు ఎదురవ్వొచ్చు కదా?

జ. ఎదురవ్వొచ్చు. అందుకు మేము సిద్ధపడే ఉన్నాం. భవిష్యత్ తరాల మంచికోసం ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత ఇక దానికి కట్టుబడి ఉండడం, మనిషి పక్షాన అండగా నిలిచే ఆచరణలను బలోపేతం చేయడమే ఇక మా విధానం. కాబట్టి, మా విధాన నిర్ణయం సరైనదేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత కూడా మాదే.

విలక్షణ ఆధ్యాత్మిక మఠం -

కైకాడి మహరాజ్ ఆశ్రమం

మా సంభాషణలో భాగంగా త్వరలోనే "జాట్ ముక్త్ మహారాష్ట్ర" ప్రచారోద్యమం మొదలవ్వనుందనీ, ఆ సంస్థకు కన్వీనర్‌గా తననే నియమించారని చెబుతూ ఆ ఆలోచనలో పాలుపంచుకుంటున్న ఒకాయన ఫోన్ చేయగా నాకు అందించారు. ఆ ఫోన్ సంభాషణతో నేను మరో ఐదొందల మైళ్ళు ప్రయాణం చేసాను.

మహారాష్ట్రలోని చంద్రభాగ నది ఒడ్డున ఉన్న పండరీపురం గురించిన పురాణ విశిష్టతలు చాలానే ఉండొచ్చు. వర్కారీ సాంప్రదాయంలో భాగంగా నామ్దేవ్, జ్ఞానేశ్వర్, ఏక్నాథ్, తుకారాం వంటి భక్తి ఉద్యమకారులకు ప్రేరణ కలిగించిన స్థలంగా కూడా ప్రసిద్ధి. అక్కడే ఉన్న కైకాడి మఠానిది ఓ విశిష్ట చరిత్ర.

1907 లో రాజారాం గా జన్మించిన కైకాడి మహరాజ్ ఆధ్యాత్మిక అన్వేషణలో భాగంగా దేశమంతటా విస్తృతంగా పర్యటించాడు. హిమాలయాల్లో కూడా ఎందరో సాధువులని కలిశాడు. తర్వాత సత్యాన్వేషణ చేసే ఆధ్యాత్మిక జిజ్ఞాసువుల కోసం "విశ్వ పుణ్య ధామం" 1954 లో స్థాపించాడు.

'ఏకీకర ఏకీకర' భజన గీతాలు మొదలుకుని రాజా రామ్మోహన్ రాయ్ సంస్కరణల్ని కూడా తన భజనల్లో ప్రస్తావించిన చరిత్ర కైకడే రాజ్ ది. విఠల్ భక్తునిగా పేరొందిన ఆయన మహిళల పట్ల అమలవుతున్న వివక్షతకి వ్యతిరేకంగా గొంతు విప్పాడు. వరకట్నాన్ని వ్యతిరేకించినాయన, సహకార సౌమ్యాన్ని కోరాడు.

ఆడంబరాలకు విరుద్ధంగా ఆధ్యాత్మికత అందరికీ ఒక్కటేనని ప్రకటించే కైకడే మఠం స్థానికంగా ప్రసిద్ధి. ఎన్నో విభిన్న విగ్రహాలు, మూర్తుల సంగమం. ఆదిమ మానవ పరిణామం మొదలు హైందవ మునులు, ఋషులు, సన్యాసులు ఎందరివో విగ్రహాలు ఇక్కడ చూడొచ్చు.

మానవతే పునాదిగా ఏర్పాటు చేసిన ఈ ఆశ్రమంలో గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, బాబు రాజేంద్ర ప్రసాద్, ఇందిరా గాంధీ లతో పాటు నాకు తెలిసి మరే ఆధ్యాత్మిక ఆశ్రమంలో లేని కార్ల్ మార్క్స్, సోక్రటీస్, మార్టిన్ లూథర్ కింగ్ ల విగ్రహాలు కూడా దశాబ్దాల క్రితమే స్థాపించడం విశేషం.

1978 లో కైకాడి మహరాజ్ మరణించారు. తర్వాత కొడుకులే ఆశ్రమ బాధ్యత చూస్తున్నారు. నాతో ఫోన్ లో మాట్లాడింది వాళ్ళ అబ్బాయి భరత్ . ఆయన ఏదో పని వల్ల లేకపోవడంతో ఆయన సోదరుడు కిరణ్ కలిశారు. పేరుకే ఆశ్రమం కానీ వసతికి ఏర్పాట్లు లేవు. అయినా ఆ రాత్రి అక్కడే ఉన్నాను.

శివాజీ ఫోటో పక్కన రాజ్యాంగ పీఠిక ఫోటో సంతోషం అనిపించింది. సాయిబాబా, గాడిగే బాబా , స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస విగ్రహాలు కలగలిసిన ఆ చోట హనుమంతుడికి ఇరువైపులా ఉన్న నాలుగు సింహాల అశోక స్తంభాలు అబ్బురపరుస్తాయి. అలా ఉన్న ఏకైక మఠం ఇదేనేమో.

ఐతే, బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోకి నుదుట దిద్దిన ఇంత తిలకం బొట్టు మాత్రం చికాకు కలిగిస్తుంది. ఎంత సంస్కార భావాలున్నా అందర్నీ

సనాతనంలో బలవంతంగా ఇమడ్చాలనే దుగ్ధ అనవసరం అనిపించింది. ఆ గ్రామంలో, ఈ మఠం లో ఇలాంటి ఘటనలు భిన్నాభిప్రాయాలు కూడా నాకున్నాయి.

మరుసటి రోజు ఉదయం తెల్లవారుజామునే మళ్ళీ ప్రయాణం. మనం కాకపోతే ఇంకెవరనే ఒక తెగువ. మనం కూడా మార్పులో భాగమౌదాం అనే తపన. " మీ వంటి వారిని కలిసినప్పుడు కలిగే ఆశ, ఆనందం వేరు" అన్న సొందాల గ్రామ సర్పంచ్ మాటలు గుర్తొచ్చి వెన్ను తట్టినట్లనిపిస్తాయి.

అదిగో, అందుకే మళ్ళీ ఈ ముచ్చట. మార్పు కోసం ముందడుగు వేసిన ఆశయాల కోసం దూర తీరాలకు సాగే పయనాల పర్వాలు. భవిషత్తు మీద భయం కంటే భవిష్యత్తు తరాలకు ఇచ్చే అభయం ముఖ్యం . అదే ఉన్న లోపాలు, రంధ్రాన్వేషణల జోలికి పోకుండా రవంత వేకువ వెలుగుల వైపు నడిపిస్తుంది.

జై భీమ్.

అనుబంధం

కెమేరా విజయకుమార్ కోసం...!
ఒక దుఃఖపూరిత భావావేశం !!

(నిఖార్సైన కులనిర్మూలనవాదికి నివాళి)

పదేళ్ళనాటి సంగతి. తిండెక్కువ కాలేదు కాన ఒళ్ళూ, తిరగడమే జీవితంగా ఉండేది కనుక కళ్ళూ ఇంతగా నెత్తికెక్కలేదు.కేసుల వల్ల యూజిలో ఉండేవాడ్ని. ఆహాఓహో కొట్టిన చాలామంది అసలు విషయానికొచ్చేసరికి కలిసిరారని,మనిషి పోరాటం ఎప్పుడూ ఒంటరేనని ప్రాక్టికల్ గా తెలుస్తున్న కాలం. అలాంటి పరిస్థితుల్లో నా పోరాటాన్ని తన పోరాటంగా చేసుకున్న ప్రజా ఉద్యమకారుడు ఎవరైనా ఉన్నారంటే అది కెమేరా విజయకుమార్ !

"ప్రశ్న అధ్యయన వేదిక" ఎలాంటి పేరది. పేర్లోనే ప్రశ్న ఉండేది. నాస్తిక, హేతువాద, కమ్యూనిస్టు, చివరాఖరికి విప్లవ సంఘాల నబడే వాటిల్లో

కూడా కులతత్వాన్ని చూసిన ఆయన,ఇంటిపేరులో కులాన్ని వెతికే దేశంలో ఉండబట్టలేక తన హాబీ ఫొటోగ్రఫీ చిహ్నంగా కెమేరానే ఇంటి పేరు చేసుకున్నాడు. ఎంత మంది కుళ్ళుకున్నా సరే పట్టించుకోకుండా నేను లేకుండా నా పుస్తకాలెన్నో అన్నీ తానై చాలా ఇష్టంగా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిపిన వాడు, నా అక్షరాల్ని నా కంటే ఎక్కువగా ప్రేమించి స్టాళ్ళు పెట్టి ప్రజల దగ్గరికి తీసుకు వెళ్ళినవాడు, 'కులానికో సవాలు' వంటి రచన ప్రచురించి దుమారం రేపిన యోధుడు !

అన్నీ కాదు కానీ ఒకట్రెండు నందర్భాలు కచ్చితంగా గుర్తుంచుకోవాలి."మతానికి మరణశాసనం, మనిషికి పునరుజ్జీవనం" చదివిన కీ.శే. ఎండ్లూరి సుధాకర్ గారు ఒక సాయంత్రం ఫోన్ చేసి అభినందించారు. తర్వాత కీ. శే. పుట్ల హేమలత నా 'ధిక్కార స్వరాలు' ఆవిష్కరించారు. సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరంలో మహ్మద్‌అఖ్లక్ హత్య తర్వాత నేనూ, రవికాంత్, కెమేరా విజయకుమార్ గారు కల్సి ఏకంగా బీఫ్ ఫెస్టివల్ కు పిలుపివ్వడం, అందుకోసం ప్రత్యేకంగా ఒక సంచిక ప్రచురించడం అప్పట్లో ఒక తిరుగులేని సంచలనం !

అది కాదు అసలు విషయం, ఫెస్టివల్ కి అనుమతి లేదనీ మాష్టారు గారిని అరెస్టు చేసి డిఎస్పీ ఆఫీసుకి తీసికెళితే అక్కడ చారిత్రక కోలమూరు

గ్రామంలో నిర్వహించడానికి అనుమతి ఇప్పించాల్సిందిగా అప్పటికప్పుడు పోలీసుశాఖకి అర్జీ ఇవ్వడంతో అక్కడున్న అధికారులు సైతం విస్తు పోయారు. అంతటి ధైర్యం ఉన్న వ్యక్తిని నేను చూడలేదు. ఎన్ని కేసులు, పిర్యాదులు, గొడవలు...దళిత బహుజనులు గుర్తుంచుకు తీరవలసిన మహా వ్యక్తాయన. అనేక అణగారిన శ్రామిక కులాల ఆత్మబంధువు. డా. బి. ఆర్. అంబేద్కర్ ని వంద ఎడ్లబండ్ల మీద ఊరేగించిన చారిత్రక గ్రామం కృష్ణాజిల్లా అంగలూరులో పుట్టిన వ్యక్తి. కవిరాజు త్రిపురనేనిది కూడా అదే గ్రామం. సామాజిక కార్యకర్త గా కులనిర్మూలన కోసం నాకో దిక్సూచి అందించిన అసాధారణ ఉద్యమ కారుడు !

ఈరోజు వీర విప్లవ వీరంగాలు చేస్తున్న అనేక మంది మిత్రులు ఆరోజు అయిపూజాడా లేరు సరికదా, తర్వాత చాలా కాలం ఆ భయంతో మాకు దూరంగానే మసులుతూ వచ్చారు. We Don't Care. ఇంకా మేం కల్సి చేద్దామని చేయలేకపోయిన అనేక కార్యక్రమాలు ఉన్నాయి. 'అంటరాని వసంతం' పై ఒక సమాలోచన సమావేశం. **Annihilation Of Caste** గురించిన విస్తృత స్థాయి చర్చా కార్యక్రమం. మార్క్సిజం – కులసమస్య పై

మీటింగ్, అలాగే బౌద్ధ దార్శనికత కోసం ఉద్దేశించిన ఒక విశిష్ట సదస్సు. దళిత బహుజనుల పై జరిగిన దాడుల ఫొటోలు, వివరాలతో ఒక ఎగ్జిబిషన్ ఏదీ అవలేదు. ఒక రకంగా నన్ను ఒంటరిని చేసి హఠాత్తుగా ఆయన మరణించడంతో కార్యాచరణ కుంటుబడింది !

రోహిత్ వేముల హత్య జరిగాక తదనంతర కార్యక్రమాలు అన్నింటినీ ప్రత్యేకంగా హైదరాబాద్ మొదలుకొని ఢిల్లీ వరకూ వెళ్ళి రికార్డు చేసారు. కోల్‌కతా నుండి ఝాన్సీ వరకూ కోరుకొండతో మొదలెడితే కోలమూరు దాకా ఆయన కెమేరా, నోటు పుస్తకం పట్టుకుని స్వయంగా వెళ్ళి వందలాది ప్రాంతాల చరిత్ర రికార్డు చేసిన తీరు ఫీల్డ్ వర్క్ అంటే ఎలా ఉంటుందో చెప్పకనే చెబుతుంది. దళిత బహుజనుల పై ఎక్కడ దాడి జరిగినా ఆయన ముందుండేవాడు. శిరోముండనం కేసులో బాధితుల పక్షాన నిల్చి మొట్టమొదటి ఫొటో తీసిన వ్యక్తి. అంతేకాదు, కులగజ్జి ఎంతగా పాతుకుపోయిందో అక్షరాల్లో పెట్టి అద్భుతమైన కథలు, వ్యాసాలు రాసిన సాహిత్యకారుడు !

మంచు బొమ్మలారా కరగండి

సమాజ ఆరోగ్యం పెంచుతూ వాకింగ్ చెయ్యండి!!

ఉదయం పూట సాయంత్రం సమయంలో వాకింగ్ చేయటం ఇప్పుడు చాలామందికి అలవాటుగా మారింది. అది మీ ఆరోగ్యం గురించైనా సమాజ ఆరోగ్యాన్ని పరోక్షంగా పెంచుతుంది. శారీరక శ్రమ పెంచడానికి నిజం మాట్లాడుకుంటే మన శరీరంలో ఉన్న కొవ్వు పదార్థం పెరగకుండా ఉండడానికి వాకింగ్ చేస్తాం. దానితోపాటే మానసిక స్ట్రెస్‌ను తగ్గించుకోవచ్చు, సంతోషాన్ని పెంచుకోవచ్చు.

మనుషులందరం ముందు మనుషులం. శత్రువులం కాదు. ఎదురీదారు మనకు నమస్కారం చేస్తున్నారంటే అది మన గొప్పతనం కాదు. ఎదుటి వారి సంస్కారం. వాకింగ్ చేసేవారిని పరిశీలించినపుడు ప్రశ్న అధ్యయన వేదిక అధ్యయనంలో తేలిందేమిటంటే "వాకింగ్‌లో మనుషులు ముదుచుకుపోయి బిడియంతో తల్లినందా చేస్తున్నారు" దానికి కూడా కారణం ఉంది. అంబేద్కర్ చెప్పినట్లు ఈ దేశంలో ఒక కులస్తుడు మరో కులస్తునికి గ్రహంతరవాసిలా కనబడతాడు. అది నూటికి 200 శాతం నిజం. ఎందుకంటే మనం పుట్టేది కులంలో. పెరిగేది కులంలో, చచ్చేది కూడా కులంలోనే. అందుకే మనం కులం వారిని తప్ప ప్రక్కవారిని కలుపుకోలేము.

దీనిని అధిగమించడానికి మీకు పైపై భుజబేలకుండా మానసిక ఈగో పెరగకుండా ప్రశ్న అధ్యయన వేదిక ఒక ప్రతిపాదన సూచిస్తుంది. అమలు చేయటానికి కొలబద్ద మీ సంస్కారం మాత్రమే. వాకింగ్‌లో కనబడిన వారిని 'Hello' అని ఒక చిరునవ్వు నవ్వి పెళ్ళండి. అంతే వారు తిరిగి నవ్వుతారు. పలకరింపు గొలుపు మానవ బంధాలలో గొప్ప మలుపు అవుతుంది. అప్పుడు మంచు బొమ్మలన్ని కరిగి సీరై మహాప్రవాహం అవుతుంది. అది నిజం. 'love thy neighbour' ఇది ఏ మత సూక్తి కాదు, ప్రజాస్వామ్యానికి మొదటి మెట్టు. Wish you all the best. ఈ కరపత్రాన్ని మీరు చదివి ప్రక్క వారికి ఇవ్వండి, మనుషుల్లో కొత్త సంస్కృతికి నాంది పలకండి.

యువమిత్రుడు 'గౌరవ్' స్ఫూర్తితో

ప్రశ్న అధ్యయన వేదిక

స్థాపితం : 1981

85-19-3, ఆల్‌ఛాంక్ కాలనీ, రాజమండ్రి-3.

అధ్యక్షులు : కెమెరా విజయ్‌కుమార్ ఫోన్ : 9440040826, 9908030246 email : cameravijaykumar@gmail.com

ప్రధాన కార్యదర్శి : పి. రవిశంకర్ ప్రసాద్ సెల్ : 99086 00996 email : ravispp1951@gmail.com

మనం కులాలతో పుట్టాం! కాని కులాల కుళ్ళుతో జీవించొద్దు



PROMOTE NEW CULTURE

(Appeal to the walkers and All Citizens)

For many of us it has become a habit to take to walking both in the morning and evening. It contributes to your physical as well as mental health. The health of the society depends on the good health of its people.

When a stranger, walking on your way greets you, it speaks of his goodness, refined manners and culture than anything else.

Unfortunately we are ridden with caste barriers and forget ourselves that we are human beings. A humane approach towards your fellow beings, to whatever cast and creed one may belong - will only solve the ills beset in our society.

Ambedkar warns us, treating one, other than one's own caste, as outcaste. Prasna Adhyanana Vedika proposes to one and all to extend their magnanimity with a 'hello' on their tongue and a smile on their lips, to whomsoever they come across, irrespective of caste and creed, while on walking or otherwise. Let us be humane and kind to each other.

Please see that this leaflet is circulated among more and more people to promote New Culture.

Prasna Adhyanana Vedika

85-19-3, Little Fort, All Bank Colony, Rajahmundry-3.

Estd : 1981

President: **Camera Vijay Kumar** Ph : 9440040826, 9908030246 email : cameravijaykumar@gmail.com

Gen. Secretary: **P. Ravi Sankar** Cell : 99086 00996 email : ravispp1951@gmail.com

CASTE IS INBORN! BUT LET US BE FREE FROM ITS STENCH

నాకెవరూ కనబడలేదు. ఈ దేశంలోని కుల సమస్యకి బహుముఖ పరిష్కారాన్ని సూచించిన అతి తక్కువ మంది మేధావుల్లో విజయకుమార్ గారొకరు. ఆయన నెగిటివ్ కథలు బ్రాహ్మణీయ కులతత్వంతో కంపు కొడుతున్న తెలుగు సాహిత్యకారుల వెలుగు ప్రసరించని విలువైన బతుకు వ్యథలు. ఏనాటికైనా ఆయన ఇతర రచనలు కూడా వెలుగుచూస్తే బావుణ్ణు!

అందరిచేత గొడవ మనిషనిపించుకున్న మార్క్స్, అంబేద్కర్, ఫూలే ధోరణులు మేలు కలయిక కెమేరా విజయకుమార్. ఈమధ్య కాలంలో స్తబ్ధత నిండిన జీవితంలోని ప్రతీ పార్శ్వంలోనూ ఆయన గుర్తుకొస్తున్నాడు. ఇతర మిత్రులు కలిసొస్తే ప్రత్యేకంగా ఆయన కోసం ఒక బుక్లెట్ తీసుకువద్దామని ఉంది. ఇప్పుడా వ్యాసాలు,రచనలు ఎక్కడున్నాయో తెలీదు. ఆర్థిక లావాదేవీలు మాత్రమే ప్రధానమైనచోట ఆత్మీయ విలువలకి తావుండదు. ఆయనతో ఉన్న అనేక విభేదాల సాక్షిగా I Miss Him A lot !

(ఈరోజు ప్రత్యేకంగా ఇదంతా ఎందుకంటే, ఈ జనవరి లో 70 వ జయంతిని పూర్తి చేసు కుంటున్న ఆయన గురించి ఏమీ చేయలేదనే బాధ మనసుని తొలిచేస్తోంది. రోహిత్ వేముల కోసం ఆయన నిర్మిద్దామనుకుని కష్టపడ్డ డాక్యుమెంటేషన్ కూడా అందుబాటులో లేదు. వాకింగ్ కోసం ప్రత్యేకంగా కరపత్రం వేస్తూ దాంట్లో నా స్ఫూర్తితో అంటూ కుల నిర్మూలన కోసం ఒక సూచన ప్రతిపాదించడం. అది చూసి పేరెందుకని నేను కోప్పడితే మళ్ళీ నా పేరు తీసేసి ఇంగ్లీషు లో కూడా ప్రచురించి ఉదయం పార్కుల్లోకి వెళ్ళి మరీ పంచడం. ఇదంతా తల్చుకుంటే ఈ రోజుకీ నాకు ఎంతగానో అబ్బురం, ఆశ్చర్యం కలుగుతుంది. ఆయన సోషల్ మీడియా లో active గా ఉన్న కాలంలో నేనసలు FB ఈ మాత్రం కూడా వాడే వాడ్ని కాదు. ఇప్పుడు ఏం రాసినా చూడటానికి ఆయన లేరు. ఈరోజు ఉదయాన్నే ఆయన FB లో దొరికిన పాంప్లెట్స్ తో పాటు కాస్త ఆలస్యంగా ఐనా, ఆయనకీ రోహిత్ వేములకీ చిరునివాళిగా పాత జ్ఞాపకాల గురించిన ఫొటోలతో ఈ చిన్న రైటప్ !)

– (FB నుండి)

ముగింపు

జీవితంలోని ప్రతి మలుపునీ ప్రేమతోనూ ఆత్మీయతతోనూ నింపుకునేందుకు చేసే ప్రయత్నమే మనల్ని మానవత వైపుకు తీసుకెళుతుంది. ద్వేషరాహిత్యం దిశగా చేసే ఆ ప్రయాణ సారమే మానవాళి జీవన ప్రస్థానంలో చివరికి మిగిలే అసలైన సార్థకత. అదే బతుక్కి, బ్రతికామనడానికి అర్థం, పరమార్థం.

అలాంటి అద్భుతమైన జీవితానికి కొలమానంగా కెమెరా విజయకుమార్ స్మృతులు తలంపు కొస్తాయి. అద్వితీయమైన ఫోటోగ్రాఫర్. మనిషిని, మానవతను, శ్రమని, శ్రమశక్తినీ, ప్రేమనీ , ప్రకృతినీ హృద్యంగా కెమెరాలో చిత్రించిన భావుకుడు. తిరుగులేని ఉద్యమశీలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నెన్నో.

ఆయన చనిపోయిన ఇన్నేళ్లకు కూడా ఫేస్ బుక్ లో ఆయన పోస్టులు, ఫొటోలు, కామెంట్లు చూస్తే సగటు వ్యక్తికి భరోసాగా ఎలా నిలబడ్డారో అర్థమవుతుంది. ఫొటోలు చాలా మంది తీస్తారు. కానీ, నాకు తెలిసీ ఈ దేశంలోని కులగజ్జి పై ధిక్కారంగా కెమెరాను ఇంటిపేరు చేసుకున్న ఏకైక వ్యక్తి విజయకుమార్.

మరణించిన పదేళ్ల తర్వాత ఆయన స్థాపించిన ప్రశ్న అధ్యయన వేదిక తరపు నుండి ఇదిలా ప్రచురించడం అంటే మరుగునపడిన ఆయన నిరంతర కృషికి, తపనకు మనస్ఫూర్తిగా నివాళి అర్పించడమే. అన్నివైపులా పరాయీకరణ చుట్టుముడుతున్న వేళ, మనిషి పక్షాన నిల్చిన ఆచరణల గుర్తింపే ఓ మిగిలున్న చిన్న ఆశ. అందులో ఒక భాగమే ఈ ప్రయాణం, ప్రచురణ. ఆసక్తి కలిగిన ఎవ్వరైనా ఈ గ్రామానికి వెళ్లొచ్చు.

మనకు తెలిసిన ఏదొక గ్రామానికి "సొందాల" గురించి చెప్పి ఆ దిశగా మంచి వైపు ప్రయత్నం చేసేందుకు తోడ్పాటు ఇవ్వొచ్చు. అయినంతలో మన

చుట్టూ జరుగుతున్న ప్రత్యామ్నాయ ప్రయత్నాల కోసం తెల్సుకుని భాగం కావొచ్చు. రండి,

మనమూ మార్పులో భాగమౌదాం !
మానవతకు మన వంతు చేయూతనిద్దాం !!
కులరహిత సమాజాన్ని నిర్మిద్దాం, పదండి !!!

Radical changes are taking place in Indian Society. The spirit of reaction, however, though moribund and doomed to ultimate decay, is still operative and is making desperate efforts to prolong it. Indian literature, since the breakdown of classical culture, has had the fatal tendency to escape from the actualities of life. It has tried to find a refuge from reality in baseless spiritualism and ideality. The result is that it has become anemic in body and mind and has adopted a rigid formalism and a banal and perverse ideology. It is the duty of Indian writers to give expression to the changes taking place in Indian life and to assist spirit of progress in the country by introducing scientific rationalism in literature. They should undertake to develop an attitude of literary criticism that will discourage the general reactionary and revivalist tendencies on questions like family, religion, sex, war and society. They should combat literary trends reflecting communalism, racial antagonism and exploitation of man by man. It is the object of our Association to rescue literature and other arts from the conservative classes in whose hands they have been degenerating so long to bring arts in the closest touch with the people and to make them the vital organs which will register the actualities of life, as well as lead us to the future we envisage.""-- Manifesto of the Progressive Writer's Association,1936

మా ఇతర ప్రచురణలు

1. ప్రజాస్వామ్య పతనం
2. అరాజకత్వం అంటే ఏమిటి ?
3. సాంఘిక తత్వం – వైప్లవ మార్గం
4. ఒక నాస్తికుడి నామా
5. ప్రజాస్వామ్య ప్రస్థానం
6. అస్థిత్వం – అరాజకత్వం
7. మద్యం పై యుద్ధం
8. మతానికి మరణశాసనం...
9. కరపత్రాల కథా కమామీషు
10. తత్వ విచారణ : తర్క వివేచన
11. కులానికో సవాలు
12. హేతువాద దృక్పథం: విధానపర కర్తవ్యం
13. కలాలు – కరపత్రాలు
14. ప్రకృతి – శాస్త్రం – సమాజం
15. పార్టీరహిత ప్రజాస్వామ్యం
16. శిథిలాక్షరం (కవిత్వం)
17. వ్యవస్థలు – వ్యసనాలు
18. ప్రజా ఉద్యమాల ప్రాతిపదిక
19. తరగతిగది తత్వశాస్త్రం
20. అభివ్యక్తి
21. భారతదేశ పతనానికి ప్రధాన కారణం:కులం
22. మహా మానవవాద తత్వవేత్త – మానవేంద్రనాథ రాయ్
23. ఆకాశమంత అక్షరమూర్తి – డా.ఆవంత్స సోమసుందర్ (శత జంత్యుత్సవ వ్యాస సంపుటి)
24. వాక్కులు – వాక్యాలు (పది ప్రసంగ వ్యాసాలు)
25. కార్యక్రమాలు – కార్యాచరణ (కొన్ని గుర్తుండిపోయిన సందర్భాల స్మృతులు)
26. ప్రజాస్వామ్యానికి బలం – ప్రత్యామ్నాయ రంగస్థలం.
27. రేపటి కోసం...(పది ప్రసంగ వ్యాసాలు)

ఇంటర్వ్యూలు - పరిచయాలు

28. ధిక్కార స్వరాలు (భావోద్యమకారుల ఇంటర్వ్యూలు)
29. విస్మృత స్వరాలు (గాంధేయ వాదుల ఇంటర్వ్యూలు)
30. సద్ధమ్మ స్వరాలు (బౌద్ధోద్యమ కారుల ఇంటర్వ్యూలు)
31. దీరోదాత్తులు (కొద్దిమంది సామాజిక కార్యకర్తల పరిచయాలు)
32. సాఫల్య జీవులు (మహానుభావులపై ప్రసంగ వ్యాసాలు)
33. మరువలేని మనుషులు: మరపురాని జ్ఞాపకాలు (కొందరు గతించిన ఆత్మీయుల స్మృతులు)

34. రాజీలేని ధిక్కార పతాకాలు (కొద్దిమంది సామ్యవాదుల పరిచయాలు)
35. మరుగునపడ్డ మహాయోధులు (కొద్దిమంది ప్రజావక్ష బుద్ధిజీవుల పరిచయాలు)
36. ఇరువురు ఏకవ్యక్తి సైన్యాలు (విశిష్ట భావోద్యమ దంపతుల పరిచయం)
37. నిత్య చైతన్య భావోద్యమ తరంగం - దేవగుత్తవు పేరలింగం (నివాళి ప్రచురణ)
38. మార్గదర్శకులు (కొందరు మంచిమనుషుల పరిచయాలు)
39. మహామానవులు (కొద్దిమంది జిజ్ఞాసుల పరిచయాలు)
40. భావజాల సౌధాలు (కొన్ని మానవీయ సంస్థల పరిచయాలు)
41. శతస్సుమాలు (శతాధిక పుస్తకాల పరిచయాలు)
42. మానవతామూర్తులు (కొద్దిమంది స్ఫూర్తి ప్రదాతల పరిచయం)

అనువాదాలు - అనుసరణలు

43. నీటిమరల గ్రామం (అకిరా కురుసోవా విలేజ్ ఆఫ్ వాటర్మిల్స్ కి తెలుగు అక్షర రూపం)
44. పురుషుడు - స్త్రీ (చలం ఏకైక ఆంగ్ల వ్యాసం తెలుగులో)
45. సంపూర్ణ ప్రజాస్వామ్యం దిశగా.. (లోక్నాయక్ జయప్రకాశ్ నారాయణ్ వ్యాసం)
46. శాస్త్రీయ హేతువాద సామ్యవాది : వివేకానంద (దత్తప్రసాద్ దభోల్కర్ రచన అనువాదం)
47. సాలీడు - ఈగ (విలియం లబ్నిష్కి పిల్లల కథ తెలుగులో)
48. నంది మూవురం (డి.డి. కొశాంబి పిల్లల కథ తెలుగులో)
49. ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో..(విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కవితా విశ్లేషణ)
50. చారిత్రక మహోద్యమం : చంపారన్ సత్యాగ్రహం (చంపారన్ శతవార్షికోత్సవ వ్యాసాలు)
51. సాంస్కృతిక ఆవశ్యకతగా స్వేచ్ఛ (యం.యన్. రాయ్ వ్యాసం తెలుగులో)
52. మన విద్యా సమస్య (లాలా లజపతిరాయ్ వ్యాసం)
53. జీవితానికి అర్థం ఏమిటి? (ఆచార్య నరేంద్రదేవ్, లోహియా వ్యాసాలు)

54. ప్రకృతి శాశ్వత ప్రగతి (సుందర్లాల్ బహుగుణ ఇంటర్వ్యూ)
55. అభివృద్ధి – ఆదివాసులు – హింస (హిమంశుకుమార్ హిందీ రచన తెలుగులో)
56. మనిషి – మార్జాలం (కానర్డ్ లోర్నెంజ్ పిల్లి కథ)
57. సినిమా కార్యకర్తల కరదీపిక (ఏ మాన్యువల్ ఫర్ ఫిల్మ్ స్క్రీనింగ్ తెలుగులో)
58. నేను – ప్రజలు – ప్రపంచం (పిఠాపురం యువరాజా ఆత్మకథ తెలుగులో)
59. భారతదేశంలో బౌద్ధ పతనం (అంబేద్కర్, రాహుల్జీ ల వ్యాసాలు)
60. అనారోగ్యాన్ని పండగ చేసుకుందాం (తమిళ నమ్మల్వార్ రచన అనువాదం)
61. భారతదేశ విముక్తి మార్గం: బౌద్ధం (డా.బి.ఆర్.అంబేద్కర్ ఐదు బౌద్ధ ప్రసంగాలు)
62. పర్యావరణ పరిరక్షణ (సుందర్లాల్ బహుగుణ రచన)
63. మన కర్తవ్య మార్గం (గదర్ వీరుడు సోహన్ సింగ్ భాక్నా రచన)
64. సైన్స్ అంటే ఏమిటి ? (వినోద్ రైనా, డి.పి.ని ం గ్ రచన తెలుగులో)
65. ఆర్.వి.కె.యం.సూర్యారావు బహదూర్, (పిఠాపురం మహరాజా జీవనచక్రం)
66. మహాత్మాగాంధీ, (ప్రొ. సచ్చిదానంద సిన్హా వ్యాసం తెలుగులో)
67. ప్రజాపక్ష మేధావి కొశాంబి (అరవింద్ గుప్తా రచన తెలుగులో)
68. నాకో భార్య కావాలి ! (అమెరికన్ స్త్రీవాద రచయిత్రి జడీ బ్రాడీ వ్యంగ్య రచన తెలుగులో)
69. ప్రజావిముక్తి ప్రదాత : డా. బి. ఆర్. అంబేద్కర్ (డా. భదంత ఆనంద్ కౌసల్యాయన్ వ్యాసం)
70. అసాధారణ ఆలోచనాపరుడు, ముస్లిం సత్యశోధక్ మండలి స్థాపకుడు : హమీద్ దల్వాయి (50 ఏళ్ళ నాటి విశిష్ట ఇంటర్వ్యూ)
71. ఈనాటి పీడితుల కోసం ; వీర్ నారాయణ్ సింగ్ వీలునామా (అమరుడు శంకర్ గుహ నియోగి పరిశోధనాత్మక చారిత్రక రచన)

72. అమరుడు భగత్‌సింగ్ (కామ్రేడ్ మన్మథనాథ్ గుప్తా 50 ఏళ్ళ నాటి విశిష్ట రచన)
73. తెర వెనుక... (మొట్టమొదటి భారతీయ కమ్యూనిస్టు, ముస్లిం డాక్టర్ రషీద్ జహాన్ లఘు నాటిక తెలుగు అనువాదం)

సేకరణ - కూర్పు - పునర్ముద్రణ

74. ఆంధ్ర రాష్ట్ర సాంఘిక సంస్కర్తలు - శతవార్షికోత్సవ సందర్భం (పి. హెచ్. గుప్తా గారి వ్యాసం)
75. కాకినాడలో ఒక సాంఘిక నంస్కరణ - శతవార్షిక సమాలోచన (యలమంచిలి వెంకటప్పయ్య గారి వ్యాసం)

పర్యవేక్షక/ భాగస్వామ్య ప్రచురణలు :

76. అద్వితీయ వైజ్ఞానికవేత్త, కీ. శే. యాళ్ళ సూర్యనారాయణ (పార్వతీపురం) విశిష్ట కృషి : భావ దీపికలు (నాస్తిక, హేతువాద, భౌతికవాద సూక్తులు)
77. వైత్రేయి బుద్ధవిహార మహానిర్మాత, మహోదయ యాజరా రచనా సంపుటి : నన్ను నేను ప్రకటించుకుంటున్నా !
78. రేపటి తరం కోసం మద్యపాన వ్యతిరేక ఉద్యమం (జనవిజ్ఞాన వేదిక ముద్రణ)
79. కులనిర్మూలనకై గళమెత్తిన సదస్సు !
80. ఏకవ్యక్తి సైన్యం : వేకా నత్యనారాయణ శాస్త్రి (బాంబు)
81. మైత్రేయి బౌద్ధ విహార - ఒక సంక్షిప్త పరిచయం.
82. నాటకం ఎప్పటికీ సజీవం (విశిష్ట సమాలోచన సమావేశం సంక్షిప్త రిపోర్టు)

సంకలనం - సంపాదకత్వం

83. మద్యపానమా? మానవత్వమా?
84. మానవతకు భరోసా
85. నహృదీయం (వదిహేనేళ్ల ప్రస్థానం)
86. పేదల కలలు (కథలు)
87. సంస్కృతి:సంక్షోభాలు- సంవాదాలు
88. ప్రత్యామ్నాయ సినిమాలు : దృక్పథాలు - దృక్కోణాలు
89. మానవీయ ఆసరా స్వరాలు...
90. భారతదేశ ప్రజలమైన మేము.. (డెబ్భై ఏళ్ళ రాజ్యాంగ విశ్లేషణ వ్యాసాలు)

91. చదువు అంటే ఏమిటి, చదువులెందుకు?
92. ప్రజలు – కళలు
93. భారతదేశంలో వందేళ్ళ కమ్యూనిజం
94. నవభారత యువదిక్సూచి భగత్సింగ్
95. కులనిర్మూలన కోసం...
96. పరాయీకరణ :పరిణామాలు – పర్యవసానాలు
97. శ్రమైక జీవన సంస్కృతి
98. ఒకే వ్యక్తి – అనేక జీవితాలు (రాహుల్జీ పై వ్యాస సంకలనం)
99. మద్యమా? మానవ మనుగడా? (మద్య వ్యతిరేక కరపత్రాలు)
100. ప్రజల కోసం పాత్రికేయం : ప్రమాణాలు – ప్రభావాలు
101. పిఠాపురానికి వెలుగురేఖలు (ముగ్గురు మహనీయుల శతజయంత్యుత్సవ పరిచయం.)
102. ఆయన జీవితమే ఒక సందేశం – దరిశి చెంచయ్య (వ్యాస సంకలనం)
103. మనుషులు – వ్యసనాలు (వ్యాస సంకలనం)
104. ఉరిమే స్వేచ్ఛా స్వరం – గరిమెళ్ళ నారాయణ (90 వ జయంతి స్మారక వ్యాస సంకలనం)
105. ప్రజాపక్ష మేధావి – అరుదైన బుద్ధిజీవి : డా. గురుకుల మిత్ర , జీవితం – ఆచరణ – కృషి (వ్యాస సంకలనం)
106. బహుముఖ ప్రజ్ఞాశాలి కోడూరి శ్రీరామమూర్తి – అసాధారణ కృషీవలునికి అక్షర నివాళి (వ్యాస సంకలనం).
107. సహృదయ మిత్రమండలి – పాతికేళ్ల విశిష్ట ప్రస్థానం (రజతోత్సవ ప్రత్యేక సావనీర్)
108. తెలుగు నాటకరంగం:నాడు – నేడు–రేపు (వ్యాస సంకలనం)